చాలా చిన్న విషయం మా భార్యాభర్తలిద్దరి మధ్యా పెద్ద అగాధాన్నే సృష్టించింది. ముందు అది చాలా చిన్న విషయంగా అనిపించినా క్రమంగా అది నేననుకున్నంత చిన్న విషయం కాదనే విషయం నాకు అర్థమయింది.

అయిదు సంవత్సరాల క్రితం శ్రీహరితో నా వివాహం జరిగింది. గడిచిన అయిదేళ్ళ నా వైవాహిక జీవితంలో నేను మిగుల్చుకుంది సాధించింది నేను 'గొడ్రాలిననే' అపవాదును మాత్రమే. ఇంకా తల్లిని కాలేదని ఆ



# జీవితం నేర్పిన పాఠం

మహర్షి



ఇంట్లో వాళ్ళు నన్ను ఒక పాపాత్మురాలిని చూసినట్లు చూసేవారు. నా అత్త అయితే మరీనూ. రోజుకు ఏ పదిసార్లో నేను గొడ్రాలిననే విషయం జ్ఞప్తికి తెస్తూ చీటికి మాటికి నన్ను దెప్పి పొడిచేది.

"ఏ జన్మలో ఎవరి ఉసురు పోసుకున్నావో ఇంకా తల్లివి కాలేదు" అని ఆమె అనే మాటలకు నాకైతే ఏ నూతిలోనో పడి చావకుండా ఇంకా నేనెందుకు బ్రతికి ఉన్నానా అనిపించేది.


పిల్లలు పుట్టక పోవటం నా తప్పు కాదే! కానప్పుడు లోకమంతా నన్నెందుకిలా ఆడిపోసుకుంటోందో నాకర్థమయ్యేది కాదు.

నా అత్త ప్రవర్తన కంటే ఆ రోజు నా భర్త అన్న మాటలే నన్ను మరింత బాధ పెట్టాయి. నా అత్తే కాదు. లోకమంతా ఏకమై నేను గొడ్రాలినని గాండ్రించినా, చాటుగా చెవులు కొరుకున్నా నేను లక్ష్య పెట్టేదాన్ని కాదేమో!

అగ్ని సాక్షిగా నా మెళ్ళో మూడు ముళ్ళు వేసి నాలో సగభాగమైన నా భర్తే అంత మాటన్నాక, అలాంటి నిర్ణయం తీసుకున్నాక నాకు ఈ వివాహ వ్యవస్థ మీదే పూర్తిగా నమ్మకం పోయింది.

ఆ రోజు -

వంటిల్లు సర్ది బెడ్‌రూమ్‌లో అడుగు పెట్టిన నేను తల ఎత్తి నా భర్త మొహం వైపు చూశాను. ఆ వేళ నా భర్త ఏదో తీవ్రమైన ఆలోచనలతో సతమతమవుతున్నట్లుగా కనిపించారు. తల



## ఇతర ఫీల్డ్

సుస్మితాసేన్‌కు నటిగా జీవితాంతం స్థిరపడాలనే ఆలోచన లేదుట. సినిమా అవకాశాలు తగ్గుముఖం పట్టగానే గార్మెంట్ బిజినెస్‌లో ఎంటర్ అయి పుష్కలంగా డబ్బు, పేరు సంపాదించుకుంటుందిట. జీవితాంతం ఒకే ఫీల్డ్‌లో మగ్గడం బోర్. ఇతర రంగాల్లో కూడా నా ప్రతిభతో రాణించాలని ఉంది అంటోంది. ఐడియా బాగానే ఉంది. కానీ మరీ లేనిపోని ఆశలతో ఉన్న డబ్బును పోగొట్టుకుంటే ఆదుకొని అన్నం పెట్టడానికి హోటల్ బిజినెస్ చేస్తున్న సంజయ్ నారంగ్‌ను దూరం చేసుకొంది. ఆ రకంగా సుస్మిత ఆ అవకాశాన్ని చేజార్చు కుందన్నమాట.

బ్రద్దలయ్యేటట్టు అంత తీవ్రంగా ఆలోచించాల్సిన విషయమేమిటబ్బా అనుకుంటూ నా భర్త భుజం మీద చెయ్యేసి అనునయంగా "ఏమిటా లోచిస్తున్నారు?" అన్నాను.

నా భర్త తల త్రిప్పి నావైపు అదోలా చూస్తూ అన్నారు. "ఈ రోజు ఉదయం నేను డాక్టర్ దగ్గరికెళ్ళాను."

"డాక్టర్ దగ్గరికా? దేనికి? మీ ఆరోగ్యానికేమైంది?" అని మాత్రం అనగలిగాను.

నా కంఠంలో తొంగి చూసిన అదుర్దా గురించి కాని, ఆర్తి గురించి కాని పట్టించుకోకుండా అన్నారు నా భర్త "నా ఆరోగ్యం గురించి కాదు". ఆ తర్వాత ఆయన చూపులు మరోవైపుకు మళ్ళాయి. కంఠంలో కూడా నేనూహించని మార్పు చోటు చేసుకుంది.

"మన పెళ్లయి అయిదు సంవత్సరాలయింది. అయినా ఇంతవరకూ మనకు పిల్లలు పుట్టలేదు. నేను డాక్టర్ దగ్గరకెళ్ళింది ఆ విషయం తెలుసుకోవటం కోసమే. డాక్టర్ ఏం చెప్పాడంటే..." ఒక్క క్షణం ఆపి మళ్ళీ చెప్పడం మొదలెట్టారు " మనకు పిల్లలు పుట్టకపోవడానికి నాలో ఏ లోపం లేదట!"

నాభర్త ఏం చెబుతున్నారో నాకైతే కొన్ని క్షణాల వరకూ అర్థం కాలేదు. అర్థమయ్యేసరికి నన్ను నేనే నమ్మలేకపోయాను.

అంటే.... పిల్లలు పుట్టకపోవటానికి తను కారణం కాదని, నేనే కారణమని, నాలోనే లోపం ఉందని చెబుతున్నారు నాభర్త.

ఆ విషయం గురించి కాదు నేనాలోచిస్తుంది. నాకు తెలియకుండా, నాకు మాటమాత్రం చెప్పకుండా ఆయన డాక్టర్ దగ్గరకెళ్ళారు. ఆ విషయమే నన్ను మరింత కృంగదీసింది.

భార్యాభర్తలిద్దరిలో ఎవరిలో లోపం ఉన్నా, ఇద్దరికీ పిల్లలు కలుగరు కదా! ఇద్దరికీ పిల్లల్ని ఎత్తుకునే యోగం ఉండదు కదా! మరి ఇంత చిన్న విషయం డాక్టర్ దగ్గరకెళ్ళి తెలుసుకోవడం ఎందుకు? నాలో ఉన్న లోపం అతనిది కాదా? అతని లోపం నాది కాదా? అయినా లోపం లేని మనిషంటూ లోకంలో ఎవరున్నారు? కొందరికి శారీరక లోపం, మరికొందరికి మానసిక లోపం.

భార్యకు తెలియకుండా భర్త డాక్టర్ దగ్గరకెళ్ళి వచ్చి పిల్లలు పుట్టకపోవటానికి నాలో ఏ లోపం లేదు. లోపమంతా నీలోనే ఉంది అని ఆ భార్యతో చెప్పటం కంటే ఘోరమైన, దారుణమైన విషయం మరొకటేముంది?

భార్యభర్తల బంధం అంటే ఇదేనా? 'నాతి చరామి' కర్థం ఇంతేనా? ఇందుకోసమేనా ఆడపిల్ల పుట్టింట్లో అందరినీ వదిలేసి భర్తను నమ్ముకుని అత్తగారింటికొచ్చేది.

ఈ లోపు ప్రక్క, నుంచి ఆయన కంఠం మరోసారి వినిపించిది. "నీకు తెలుసు పిల్లలంటే అమ్మకి ప్రాణమని. అమ్మ పిల్లలకోసం ఎంతగా తపించిపోతుందో కుడా నీకు తెలుసు. నీకెలాగూ పిల్లలు పుట్టే యోగం లేదు కాబట్టి, నేనొక నిర్ణయానికొచ్చాను". చెప్పడం ఆపారాయన. ఒక్క క్షణం నా గుండె ఆగి కొట్టుకుంది. ఈ లోపు ఆకాశం ముక్కలయ్యేటట్టు, భూమి బ్రద్దలయ్యేట్ట ఆయన కంఠం వినిపించింది.


"అమ్మ సంతోషం కోసమైనా నేను రెండో పెళ్ళి చేసుకోక తప్పదు. అంతమాత్రం చేత నీకు విడాకులిస్తానని మాత్రం అనుకోకు".

నేను మాట్లాడే స్టేజీని దాటి పోయాను. కేవలం ఒక శ్రోతగానే మిగిలిపోయాను. అయినా నా భర్త తనంతట తాను ఒక నిర్ణయానికొచ్చేశాక ఇక నేను మాట్లాడి మాత్రం ఏం ప్రయోజనం? అయినా ఏం మాట్లాడగలను నేను.

నువ్వు మరో అమ్మాయిని పెళ్ళి చేసుకోవటానికి వీల్లేదు అని గొంతు చించుకొని అరవాలా? లేక అన్యాయం చేయకండి అని కాళ్ళు పట్టుకొని బ్రతిమాలుకోనా? లేకపోతే.... మనకు పిల్లలు పుట్టకపోతే పుట్టకపోయారు. అనాధాశ్రమం నుం....

నా ఆలోచనలు అక్కడే ఆగిపోయాయి. అవును.... పిల్లలు లేని తాము అనాథాశ్రమం నుంచి ఇద్దరు పిల్లల్ని తెచ్చుకొని పెంచుకుంటే బాగుంటుంది కదా!

ఆ ఆలోచన రాగానే నాకెందుకో ఒక్కసారిగా చెప్పలేనంత సంతోషం వేసింది. సాక్షాత్తు నాకే పిల్లలు పుట్టినంత సంతోషం అది. అంత సంతోషాన్ని భరించలేని దాని మల్లే ఒక్కసారిగా




నా భర్త చేతుల్ని నా చేతుల మధ్యకు తీసుకుని వూపేస్తూ అన్నాను.

“పిల్లలంటే మీకే కాదు. నాకూ ప్రాణమే. మనకెలాగూ పిల్లలు పుట్టరు. కాబట్టి అనాథాశ్రమం నుంచి ఇద్దరు పిల్లల్ని తెచ్చుకొని పెంచుకుందాం. మీకు నేను, నాకు మీరు, మనకు ఇద్దరు పిల్లలు. ఎవరి పిల్లలైతే మాత్రమేం. మనం వాళ్ళను మన సొంత బిడ్డల్లా ప్రేమాభిమానాలు పంచిస్తే... రేపు వాళ్ళు మనల్ని అలాగే చూస్తారు. మీరే ఆలోచించండి.

నేడు ఎంతమంది తల్లిదండ్రులు తమకే పుట్టిన సంతానం చేత చెప్పు దెబ్బలు తింటూ ఛీ అనిపించుకోవటం లేదు. ఏమంటారు?” చెప్పటం పూర్తి చేసి నేను నా భర్త మొహం వైపు ఆశగా చూడసాగాను. నా భర్త నుంచి ఏ సమాధానం వస్తుందో అని వూపిరి బిగపట్టాను.

ఏవో వినకూడని మాటలు నా నుంచి విన్నట్లు ముఖం పెట్టి “ అనాథాశ్రమం పిల్లలా... మతి ఉండే మాట్లాడుతున్నావా నువ్వు. ఈ మాటలు నీ అత్తగాని విని ఉంటే నిన్ను ఇక్కడికిక్కడే చంపి పాతేసి ఉండేది. అయినా మనకు పిల్లలు పుట్టకపోవటానికి కారణం నేను కాదే! అనాథాశ్రమం పిల్లల్ని నా పిల్లలుగా అనుకోవలసిన ఖర్మ నాకేమిటి? నేను మరో పెళ్లి చేసుకొని తీరతాను. ఈ విషయంలో ఇక నువ్వేమీ అడ్డు చెప్పకు...” ఖండితంగా చెప్పేశాడాయన.

“మీరు మరో పెళ్ళి చేసుకున్నంత మాత్రాన పిల్లలు పుడతారన్న గ్యారంటీ ఏముంది? నా మాట వి...” నేను చెప్పటం పూర్తి కాక ముందే నా మాటలకు అడ్డు తగులుతూ “ఈ లోకంలో అందరూ నీ లాంటి గొడ్రాళ్ళే ఉంటారను కున్నావా?.... నోర్మూసుకుని పడుకో” చెప్పి మంచం చివర అటువైపు తిరిగి పడుకున్నాడు నా భర్త.



## మోడల్‌గా సుమంత్

అక్కినేని నాగార్జున మేనల్లుడు, హీరో సుమంత్ సినిమాలన్నీ ఫ్లాప్ అయిన తరువాత మోడలింగ్ రంగంపై దృష్టిసారిస్తు న్నాడు. ఇటీవల హైదరాబాద్‌లోని రెండు మూడు ఫ్యాషన్ షోలలో సుమంత్ మోడల్‌గా పాల్గొన్నాడు. ప్రస్తుతం ఒక చిత్రంలో హీరోగా నటిస్తున్నా.... పొడగరైన సుమంత్‌కు రాంప్ మోడల్‌గా హైదరాబాద్‌లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

అతనన్న ఆ చివరి మాట చాలు. అతని దృష్టిలో భార్యగా నా స్థానమేమిటో నేను తెలుసుకోవటానికి. ఆ సమయం నాకైతే ఏం చేయాలో అతనికెలా చెప్పాలో కూడా అర్థం కాలేదు.

అయినా “నువ్వు గొడ్రాలివి” అని నా భర్తే నా మొహం మీద అన్న తర్వాత అతనికి ఏదో ఒక విధంగా నచ్చచెప్పాలని ప్రయత్నించడం కూడా వ్యర్థమే కదా!

అయినా నేనెందుకంతగా దిగజారి నా భర్తను ప్రాధేయపడేది? ఆత్మాభిమానాన్ని చంపుకొని అంతగా దిగజారాల్సిన అవసరం నాకేమిటి? అతను నా భర్త అయినందుకా? భర్త అయితే... భార్యగా అతని దృష్టిలో నా స్థానమేమిటి?

‘భర్తంటే భరించువాడు’ అని శాస్త్రాలు చెబుతున్నాయి. ‘పతియే ప్రత్యక్ష దైవం’ అని వేదాలు ఘోషిస్తున్నాయి. మరి భరించే భర్తే బాధించే భర్తగా ప్రవర్తిస్తున్నప్పుడు ‘పతియే ప్రత్యక్ష దైవం’ కాదు అని నేనంటే తప్పేమిటి?

ఇలాంటి ఆలోచనలతోనే సతమతమవుతూ నేను కూడా అదే మంచం మీద ఇటు చివర పడుకున్నాను. ఎదురుగా విశాలమైన అతని వీపు భాగం కనిపిస్తోంది.

మొదటి రాత్రి ఇదే మంచం మీద పడుకొని ఈ వీపు చుట్టూతా చేతులు బిగించి వైవాహిక జీవితం గురించి ఎన్నెన్నో కలలు కన్నాను. ఇప్పుడు ఇదే మంచం మీద పడుకొని అసలు వైవాహిక జీవితం గురించి వూహించుకోవటానికే భయమేసే ఆలోచనలతో మిగిలిపోయాను.

నాకెందుకో విపరీతమైన నవ్వొచ్చింది. దానితో పాటు మరో ఆలోచన కూడా కలిగింది.

రేపు నా భర్తకు మరో అమ్మాయితో పెళ్ళి వాళ్ళిద్దరూ నా కళ్ళ ముందే ఈ ఇంట్లో తిరుగుతుంటే అప్పుడు నా పరిస్థితి ఏమిటి?

ఆ ఆలోచన నన్ను భయకంపితురాలిని చేసింది. ఇంతకంటే నా భర్తనొదిలేసి పుట్టింటికెళ్ళి పోవటమే మంచిదనిపించింది. భర్త దగ్గర వుండి మాత్రం నేను చేయగలిగిందేముంది? తిండి కోసమే అనుకుంటే అది పుట్టింట్లో కూడా దొరుకుతుంది. ఒకవేళ సెక్స్ కోసమా అనుకుంటే మనసే లేని మనిషితో సెక్స్ మాత్రం ఎందుకు? అయినా నరాల ఉద్రిక్తత చల్లార్చుకోవటానికి భర్తే కావాలా? అందుకోసమా ఈ మూడు ముళ్ళు? అగ్ని చుట్టూ ప్రదక్షిణలు? వేదమంత్రాలు


✻ ✻ ✻

నా భర్త రెండో పెళ్ళి చేసుకోవటం కోసం ప్రయత్నిస్తుండగా నేను పుట్టింటికొచ్చేశాను. నాన్నైతే వాళ్ళ మీద పోలీస్ కేసు పెడతానని స్టేషన్ కెళ్ళబోయారు.నేనే వద్దని వారించాను. ఇక అమ్మకైతే ఏడుపొక్కటే తక్కువ.

ఇప్పుడంత బాధపడాల్సిన అవసరం లేదని, మధ్యలో వచ్చిన భర్త మధ్యలోనే దూరమయ్యాడని నా జీవితం నాతోనే వుందని అమ్మకు నచ్చచెప్పాను.

పుట్టింటికి రావటంతోనే చిన్న కాన్వెంట్ పెట్టి

## ‘ధనలక్ష్మి!...’ ఐ లవ్ యూ’





## మరో పదేళ్ళు

సెక్సీ హీరోయిన్ బిపాసాబసు బిజీ హీరోయిన్‌గా మారి క్షణం తీరిక లేకుండా షూటింగ్‌ల మీద షూటింగులు చేస్తూ ఉంది. వచ్చే ఏడాది నుంచి అలా కాకుండా తన కోసం కొంత సమయాన్ని కేటాయించుకునేలా ప్లాన్ చేసుకుంటుందిట. బిపాసాకు ఇప్పుడు బెడ్‌రెస్ట్ తీసుకునే సమయం కూడా లేదట. ఇంకా పదేళ్ళపాటు ఈ ఫీల్డ్‌లో కొనసాగాలని బిపాసా అనుకుంటోంది.

పిల్లలకు చదువు చెప్పటం మొదలు పెట్టాను. మధ్య మధ్యలో అల్లికలు, కుట్లు పనులు ఉండనే ఉన్నాయి. ఇప్పుడయితే జీవితం ఎంతో ప్రశాంతంగా ఉందనిపించింది. నా మీద పెత్తనం చెలాయించేవాళ్ళు కాని, సూటిపోటీ మాటలతో నన్ను హింసించే వాళ్ళు కాని ఇప్పుడు లేరు. అన్నింటికంటే సంతోషకరమైన విషయమేమిటంటే.... నేను గొడ్రాలిననే విషయం గుర్తు చేసేవాళ్ళు లేకపోవటమే.

నేను కాన్వెంట్ పెట్టిన కొంతకాలం తర్వాత ఓ వ్యక్తి తన ఇద్దరు పిల్లల్ని తీసుకొని నా కాన్వెంట్‌కొచ్చాడు.. అతని పేరు గోపినాథ్. వయసు ముప్పై-ముప్పై అయిదు మధ్య ఉంటుంది. ఏదో కంపెనీలో సూపర్‌వైజర్‌గా జాబ్ చేస్తున్నాడు. అతని భార్య ఈ మధ్యే క్యాన్సర్‌తో మరణించిందట.

తల్లి లేని ఆ ఇద్దరు పిల్లల్ని నా దగ్గరకు ట్యూషన్ కోసం తీసుకొచ్చాడు. అలా మా ఇద్దరి మధ్య తొలిసారిగా పరిచయమేర్పడింది. అయితే ఆ పరిచయం అంతటితో ఆగలేదు.

అతను ప్రతిరోజూ ఉదయం ఎనిమిదింటికి పిల్లల్నిద్దర్నీ స్కూటర్ మీద తీసుకొచ్చినా నా దగ్గర వదిలి ఆఫీస్ కెళ్ళేవాడు. అలా మా ఇద్దరి మధ్య తరుచూ మాట్లాడుకోవటానికి అవకాశం ఉండేది. క్రమంగా నన్ను చూడగానే అతని పెదాల మీద నవ్వు ప్రత్యక్షమయ్యేది. నేనూ అంతే! అతనిని చూడగానే పలకరింపుగా నవ్వేదాన్ని.

పిల్లలిద్దరూ వాళ్ళ డాడీ రాగానే స్కూటర్ ఎక్కి నా వైపు చూస్తూ 'టాటా' అంటూ చేతులు వూపటం, బదులుగా నేను కూడా గాలిలో చేయి వూపటం. అదే సమయంలో అతను నా వైపు చూస్తూ వెళ్ళొస్తాం అన్నట్టుగా సైగ చేయటం. నాకైతే ఇదంతా థ్రిల్లింగ్‌గా వుండేది. ఆ పిల్లలు నా అనిపించేది. వాళ్ళు వెళ్ళిపోగానే మనసంతా శూన్యం అవరించేది. మళ్ళీ వాళ్ళను ఎప్పుడెప్పుడు చూస్తానా అని ఒకటే ఆత్రంగా ఉండేది.

బహుశా ఒకరి కోసం ఒకరు బ్రతకటం అంటే ఇదేనేమో!

ఆ పిల్లలిద్దరూ నా ప్రేగు తెంచుకు పుట్టలేదు. అయినా నాకు పుట్టిన పిల్లలుగా అనిపించేది. అతనేమీ నాకు తాళి కట్టిన భర్త కాదు. అయినా నా మనిషిగానే అనిపించేది.

ఇద్దరు మనుషుల్ని కేవలం పెళ్ళి మాత్రమే జీవితాంతం ఒక తాటిపై నడిపించగలదు అని ఒకప్పుడు అనుకునేదాన్ని. ఇప్పుడయితే ఆ ఆలోచన పటాపంచలయింది. కేవలం ప్రేమ, ఆప్యాయత అనేవి మాత్రమే ఇద్దరు మనుషుల్ని ఏకం చేయగలవు.

ఆ రోజు జరిగిందా సంఘటన.

తమను ఇంటికి తీసుకెళ్ళటం కోసం స్కూటర్ మీదొచ్చిన తండ్రిని చూస్తూనే అన్నాడు బాబు.

"టీచర్! ఈ రోజు మేం సినిమాకెళుతున్నాం. మీరు కూడా రండి". పాప కూడా అన్నయ్యకు సపోర్ట్ చేస్తున్నట్టుగా నా చేతిని పట్టుకొని తన వైపుకు లాగుతూ అంది - "అవును టీచర్! మీరొస్తేనే మేం సినిమాకెళతాం".

ముందు నేను వాళ్ళతో పాటు సినిమాకెళ్ళటానికి నిరాకరించాను. ఆ పిల్లలిద్దరూ మరీ మెండికెయ్యటంతో వెళ్ళక తప్పలేదు.

టిక్కెట్లు తీసుకొని హాల్లోకెళ్ళిన తర్వాత గోపినాథ్ నాకు మాత్రమే వినిపించేటంత కంఠంతో అన్నాడు - "మిమ్మల్ని సినిమాకు పిలవమని పిల్లల చేత నేనే చెప్పించాను".

నేను బిత్తరపోయి అతనివైపు చూశాను. ఆ మసక వెలుతురులో అతని మొహం స్పష్టంగా కనిపిస్తుంది. నేను తన వైపు చూడడం చూసి మళ్ళీ అతనే అన్నాడు - "మీతో కలిసి సినిమా చూడాలనిపించింది. నేను పిలిస్తే రారని, పిల్లల చేత పిలిపించాను. తప్పుగా అనిపిస్తే క్షమించండి".

నేను నొచ్చుకుంటున్నట్లుగా అన్నాను "ఛ!ఛ! అలాంటిదేమీ లేదు. ఒకవేళ మీరు పిలిచినా నేను వచ్చేదాన్నేమో!"

ఆ మాటలకు అతని మొహం కాంతివంతం కావటం నేను గమనించకపోలేదు. ఆ తర్వాత మరో నెల రోజులకు మా ఇద్దరి మధ్య మరో విషయం చర్చకొచ్చింది.

ఆ రోజు పిల్లల్ని తీసుకొని మేమిద్దరం పార్కుకొచ్చాం. పిల్లలిద్దరు దూరంగా వెళ్ళి ఆడుకుంటున్నారు. మేమిద్దరం ప్రక్కప్రక్కనే కూర్చున్నాం. నేనైతే నేల చూపులు చూస్తూ కూర్చున్నాను. ఏం మాట్లాడాలో తెలియని పరిస్థితి. మా ఇద్దరి మధ్యా నెలకొన్న గాఢమైన నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ ముందుగా అతనే అన్నాడు.



"సరోజా గారూ! మీరేమీ అనుకోనంటే నేకొక విషయం గురించి చెప్పాలనుకుంటున్నాను."

నేను తల ఎత్తి అతని వైపు చూస్తూ ఒకింత చిరునవ్వుతో "చెప్పండి" అన్నాను.

అప్పటి వరకూ నన్నే చూస్తున్న అతను చప్పున చూపులు మరల్చి చెప్పటం మొదలు పెట్టాడు.

"మిమ్మల్ని చూసిన మొదటి క్షణంలోనే మీమీద అదో రకమైన ఇష్టం కలిగింది. క్రమంగా అది ప్రేమగా మారింది. నాలాగే మీరు నన్ను ఇష్టపడితే మనం పెళ్ళి చేసుకుందాం. అలా అని మిమ్మల్నేమీ బలవంతం చేయటం లేదు. మనస్ఫూర్తిగా మీ కిష్టమయితేనే?"

"నా గురించి మీకు పూర్తిగా తెలియదు. అందుకే అలాంటి నిర్ణయం తీసుకున్నారు".

"లేదు. లేదు. మీ గురించి నాకు పూర్తిగా తెలుసు. మీకు పెళ్ళయ్యింది. పిల్లలు పుట్టని కారణంగా మీ భర్త మరో పెళ్ళి చేసుకోవాలను కున్నారు. దాంతో మీరు భర్తతో తెగతెంపులు చేసుకుని పుట్టింటికొచ్చేశారు.

మీ గురించి అన్ని విషయాలు తెలుసుకున్నాను. కనుకనే మిమ్మల్ని పెళ్ళి చేసుకోవాలనుకున్నాను. మీ నిర్ణయం ఏమిటో ఇప్పుడే చెప్పాల్సిన అవసరం లేదు. రెండు మూడు రోజులు ఆలోచించుకునే చెప్పండి".

"రెండు మూడు రోజులు అవసరం లేదు. నా నిర్ణయమేమిటో ఇప్పుడే చెబుతాను.

మీ పిల్లలకు తల్లిగా, మీకు భార్యగా మీతో కలిసి బ్రతకటానికి, మీతో జీవితాన్ని పంచుకోవటానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కాని మీరు చెప్పినట్లుగా మనం పెళ్ళి చేసుకోటం మాత్రం నాకు ఇష్టం లేదు.

నాకు మీరు నచ్చారు. మీకు నేను నచ్చాను. నా అవసరం మీకుంది. మీ అవసరం నాకుంది. అన్నింటికీ మించి ఒకరి మీద మరొకరికి ప్రేముంది. ఆ ప్రేమ చాలు మనం కలిసి బ్రతకటానికి".

అతను నావైపు అయోమయంగా చూడడం మొదలుపెట్టాడు. అది గమనించి మరలా నేను అన్నాను.

"నాకు తెలుసు. నా మాటలు మీకు షాక్ కలిగించి వుంటాయి." అతను తొట్రుపడి "లేదు. లేదు చెప్పండి" అన్నాడు.

నేను చెప్పటం ఆపలేదు. "నేను శ్రీహరిని పెళ్ళి చేసుకున్న మొదట్లో ఇతను నా భర్త. ఈమె నా అత్త. ఇది నా ఇల్లు అని ఎంతగానో మురిసిపోయేదాన్ని. చివరికేమైంది? నాకు తెలియకుండానే నాలో ఆ ఫీలింగ్స్ మాటుమాయం కాసాగాయి.. అసలు ఈ ప్రపంచంలో నాది నా సొంతం అంటూ ఏదైనా ఉందా? అనిపించింది. నిజంగా ఎవరు నా వాళ్ళు? తల్లిని కాలేని నా చిన్న లోపాన్ని కూడా అర్థం చేసుకోలేని నా భర్త నా వాడా? లేక రెండో పెళ్ళి చేసుకుంటే ఆ మొదటి భార్య పడే నరకం ఎలాంటిదో తెలిసి కూడా తన కొడుకుక్కి రెండో పెళ్ళి చెయ్యటానికి చూసిన నా అత్త నా మనిషా? ఎవరు నా వాళ్ళు?

అప్పుడు ఒక గొప్ప సత్యం గురించి నేను తెలుసుకున్నాను. నా పరిస్థితిగాని బాగులేకపోతే నా కష్టం గురించి కాని, నా కన్నీళ్ల గురించి కాని పట్టించుకునే నాథుడే ఉండడు ఈ లోకంలో. నాకు నేనే. సంతోషం కలిగినా... దుఃఖం వచ్చినా...

ఈ రోజు మీ పిల్లలకు తల్లిగా నా బాధ్యతను నేను నిర్వర్తిస్తాను. అంతమాత్రం చేత రేపు వాళ్ళు ఒక తల్లిగా నన్ను గౌరవిస్తారనే నమ్మకం నాకు లేదు. అందుకు నేనేమీ బాధపడను కూడా. ఈ లోకంలో నేనే అశాశ్వతం. నేను పెంచిన పిల్లలు ప్రేమాభిమానాలు నాకు శాశ్వతమా?

అలాగే మనం అగ్ని సాక్షిగా పెళ్ళి చేసుకున్నా జీవితాంతం కలిసి మెలిసి బ్రతుకుతామనే నమ్మకం నాకు లేదు. ఏమో? ఈ రోజు మనకు ఒకరి మీద మరొకరికి ప్రేముంది. ఆ ప్రేమ అలాగే జీవితాంతం ఉంటుందన్న నమ్మకం ఏముంది?

మనం ఎంత చిత్రంగా కలుసుకున్నామో అంతే విచిత్రంగా విడిపోవచ్చు. అందుకే మనం పెళ్ళి కాని భార్యాభర్తలుగా కలిసి బ్రతుకుదాం.

అలా అని ఈ ప్రపంచంలోని స్త్రీలంతా నాలా బ్రతకాలని నేను కోరుకోవటం లేదు. ఇది కేవలం నా జీవితం నాకు నేర్పిన పాఠం వల్ల నేను తీసుకున్న నిర్ణయం మాత్రమే."

నేను చెప్పటం పూర్తి చేశాను. అతను నా చేతుల్ని తన చేతుల మధ్యకు తీసుకునే ప్రయత్నం చేస్తూ అన్నాడు " మీ జీవితం మీకు నేర్పిన పాఠం నిజంగా నాకూ పాఠమే అయ్యింది. మిమ్మల్ని నేనర్థం చేసుకోగలను. మీరు చెప్పినట్టుగానే మనం పెళ్ళికాని భార్యాభర్తలుగా జీవితాంతం కలిసి బ్రతుకుదాం".చెప్పి అతను లేచి నిలబడి తన చేతిని నాకందించారు. ఆ చేతిని అందుకుని లేచే ప్రయత్నం చేస్తూ పిల్లల కోసం చూశాను.

ఒక అసాధారణ నిర్ణయం తీసుకున్న ఒక స్త్రీ తమకు తల్లయ్యిందని తెలియని ఆ పసిపిల్లలిద్దరూ చిరునవ్వుతో మా వైపు పరుగెత్తుకు రాసాగారు.

❀

# పాయసం పద్యాలు

## జాగతేరహో!

దేశం మత సమస్యల్ని ఎక్కడికక్కడ
పరిష్కరించుకోవాలి వెంటనే తేగేసి!
అసలే పాకిస్థాన్ నక్కవ్యూహం పన్నుగడ
పొగేసి చోద్యం చూడాలని ఆపై నిప్పెగదోసి!!

✳ ✳ ✳

మత ఛాందసులకు ముఖ్యం కాదు దేశం
మతం వీళ్ళబ్బ సొమ్మట! ముఖ్యం ఆవేశం
ఆలోగా ప్రక్కవాడు పోస్తున్నాడు ఆజ్యం
మేలుకోండికనైనా తప్పదు సమర రాజ్యం!

## కహానీ 'కుర్సీకా'!

అధికారం కుర్చీ దిగాలంటే
మనసొప్పదు, చెప్పలేని బాధ
అధిష్టానానికి కట్టుబడతామనే కథ
దిగరు కుర్చీ, ఆపై సైసై రాజకీయం రొద!

✳ ✳ ✳

గెంటినా వెళ్లరు పైగా అస్మదీయులం
పార్టీకెల్ల వేళలా అతి విధేయులం
అంటూనే పుట్టిస్తారు ముసలం
వీరి బాధ పడలేక చివరికి 'పదవీ' తాయిలం!

**-పాయసం సుబ్రహ్మణ్యమహర్షి**

